


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 507 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 28-ఫిబ్రవరి 2025 పేజీలు : 16 వెల రూ.6/



## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో
# భారత్ వెనుకంజ
## 9 అంశాలలో పనితీరు నిరాశజనకం

**- సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భారత్ వెనుకంజ**
**- 9 అంశాలలో పనితీరు నిరాశాజనకం**
**- దేశంలో ఉత్తరాఖండ్ టాప్‌బీహార్ లాస్ట్**

న్యూఢిల్లీ: ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీఎస్‌లు) సాధనలో భారత్ పనితీరు ఏమంత ఆశాజనకంగా లేదు. లక్ష్యాల సాధనలో పురోగతి నెమ్మదిస్తోంది. మొత్తం 167 దేశాల పనితీరును విశ్లేషించగా భారత్ 109వ స్థానంలో నిలిచింది. ఇది భారత్‌కే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా ఆందోళన కలిగించే విషయమని బుధవారం విడుదలైన నివేదిక తెలిపింది. గత సంవత్సరంతో పోలిస్తే మన దేశం తన ర్యాంకును మూడు స్థానాలు మెరుగుపరచుకోవడం కొంత ఊరట కలిగించే అంశం. సుస్థిర అభివృద్ధి నివేదిక, 2024కు సంబంధించిన నీతి ఆయోగ్ నివేదిక ఆధారంగా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) ఈ నివేదికను ప్రచురించింది.



## ఆటంకాలున్నా శరవేగంగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

**-అడుగడుగునా ఎన్నో అవంతరాలు**
**-అయినా ఆగకుండా సాగుతున్న ఆపరేషన్**
**-జియాలజీ నిపుణుల సూచనలతో డీ వాటరింగ్ ప్రక్రియ**
**-లోకో ట్రైన్‌లో ఐదు టబ్బుల బురద బయటకు**
**-నిమిషానికి ఐదు లీటర్ల మేర నీటి ఊట**
**-యంత్రాలతో తోడేస్తున్న సిబ్బంది**
**-టీబీఎం కటింగ్ కోసం సౌత్ సెంట్రల్ రైల్వే బృందం**
**-సొరంగంలో 57 మంది నిపుణుల సహాయక చర్యలు**
**-నిరంతరంగా సాగుతున్న సహాయక ప్రక్రియ**
**-లోపలకు ఆహారం, నీరు పంపుతున్న అధికారులు**



### ఆ విషయంలో కేంద్రం బాధ్యత వహించాలి..
## లేకపోతే చూస్తు ఊరుకోం

సిద్ధిపేట జిల్లా: పట్టభద్రులు అందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఇవాళ(గురువారం) హుస్నాబాద్ టౌన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వినియోగించుకున్నారు.



## యూరియా కొరత రాకుండా చూడాలి

**-ఎరువుల కొనుగోలు కేంద్రాలను తెరవాలి : వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు**

హైదరాబాద్ రాష్ట్రంలోని రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని వ్యవసాయ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## తెలంగాణకు
# సీఎం రేవంతా.. నేనా..

**-కౌంటర్ ఇచ్చిన కిషన్ రెడ్డి**

న్యూఢిల్లీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక నేనా? అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రేవంత్ ను నిలదీశారు.. తెలంగాణలో ప్రాజెక్ట్ లను అడ్డుకుంటున్నారని, కేంద్రం నుంచి ఎటువంటి సాయం అందకుండా చేస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యాలపై ఆయన ధీటుగా స్పందించారు..



# సింగరేణి బొగ్గు ధర తగ్గించండి

**- పరిశ్రమల యాజమాన్యాలు వినతి**
**-సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం**
**-తమపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే**
**-సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు**
**-సింగరేణి సీఎండీ బలరామ్ కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి**




## బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో

**- రేవంత్‌కు కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్**

ఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు.



# ఆటంకాలున్నా శరవేగంగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

**-అడుగడుగునా ఎన్నో అవంతరాలు**
**-అయినా ఆగకుండా సాగుతున్న ఆపరేషన్**
**-జియాలజీ నిపుణుల సూచనలతో డీ వాటరింగ్ ప్రక్రియ**
**-లోకో ట్రైన్‌లో ఐదు టబ్బుల బురద బయటకు**
**-నిమిషానికి ఐదు లీటర్ల మేర నీటి ఊట**
**-యంత్రాలతో తోడేస్తున్న సిబ్బంది**
**-టీబీఎం కటింగ్ కోసం సౌత్ సెంట్రల్ రైల్వే బృందం**
**-సొరంగంలో 57 మంది నిపుణుల సహాయక చర్యలు**
**-నిరంతరంగా సాగుతున్న సహాయక ప్రక్రియ**
**-లోపలకు ఆహారం, నీరు పంపుతున్న అధికారులు**

అమ్రాబాద్ / అచ్చంపేట, : శ్రీశైలం ఎడమ బ్రాంచ్ కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో రెస్క్యూ టీమ్ సభ్యులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ కోసం పది ఏజెన్సీల రెస్క్యూ బృందాలు ఆరు రోజులుగా సహాయక చర్యలు చేపట్టిన విషయం తెలిసింది. ఆరోరోజుకు చేరిన వారి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యుల్లో మరింత ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదం జరిగి ఆరు రోజులు గడుస్తుండటంతో కార్మికులు ప్రాణాలతో ఉన్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సహాయక చర్యలకు ప్రధాన ఆటంకంగా ఉన్నా మూడు అవంతరాలను అధిగమించడానికి బుధవారం ప్రణాళిక ఆచూకీ గుర్తించడం చేపట్టిన ఆపరేషన్ కూడా సత్ఫలితాలు ఇస్తున్నట్లు కనిపిస్తోంది.




ప్రమాదం జరిగే ప్రదేశానికి రెస్క్యూ టీమ్ చేరినట్లు సమాచారం.

**జియాలజీ నిపుణుల సూచనతో%**

టన్నెల్ లోని ప్రమాద ప్రదేశంలో 15 ఫీట్ల ఎత్తు 200 మీటర్ల మేర బురద పేరుకుపోయిందని, ఇదే సహాయక కార్యక్రమాలకు అవంతరాలని, అలాగే సహాయక చర్యలు ముందుకు సాగకపోవడానికి ఇదే కారణమని రెస్క్యూ సిబ్బంది గుర్తించారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తొలగించడం, ద్వారా డీబీఎం ముందుభాగం చెరుకోనున్నట్లు ప్రణాళిక చేశారు. ఈ ప్రణాళిక మేరకు జియాలజీ నిపుణులను రప్పించి వారి సూచనలతో బురద, నీటి ని తొలగిస్తున్నారు. ఉదయం జియాలజీ నిపుణులు, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి, జేపీ కంపెనీకి చెందిన 57 మంది బృందం లోకో రైలులో లోపలకు వెళ్లారు. అయితే అందులో ఐదు పెద్దపెద్ద బకెట్లతో బురదను లోకో ట్రైన్‌లో బయటకు తీసుకువచ్చారు. ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

**టీబీఎం కటింగ్ కోసం సౌత్ సెంటర్ రైల్వే సాయం**

టీబీఎం కటింగ్ కోసం సౌత్ సెంటర్ రైల్వేలో పనిచేస్తున్న నిపుణుల సాయం తీసుకున్నారు. సికింద్రాబాద్ నుంచి ఐదుగురు బృందం సభ్యులు ఇక్కడకు చేరుకున్నారు. వారితో పాటు సామాగ్రిని కూడా లోకో ట్రైన్‌లో లోపలకు పంపించారు. ఇప్పటి వరకు ఉన్న పది ఏజెన్సీలతోపాటు సహాయక చర్యల్లో రైల్వే శాఖ నిపుణులు కూడా పాల్గొన్నారు.




## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భారత్ వెనుకంజ

**- 9 అంశాలలో పనితీరు నిరాశాజనకం**
**- దేశంలో ఉత్తరాఖండ్ టాప్‌బీహార్ లాస్ట్**

న్యూఢిల్లీ: ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీఎస్‌లు) సాధనలో భారత్ పనితీరు ఏమంత ఆశాజనకంగా లేదు. లక్ష్యాల సాధనలో పురోగతి నెమ్మదిస్తోంది. మొత్తం 167 దేశాల పనితీరును విశ్లేషించగా భారత్ 109వ స్థానంలో నిలిచింది. ఇది భారత్‌కే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా ఆందోళన కలిగించే విషయమని బుధవారం విడుదలైన నివేదిక తెలిపింది. గత సంవత్సరంతో పోలిస్తే మన దేశం తన ర్యాంకును మూడు స్థానాలు మెరుగుపరచుకోవడం కొంత ఊరట కలిగించే అంశం. సుస్థిర అభివృద్ధి నివేదిక, 2024కు సంబంధించిన నీతి ఆయోగ్ నివేదిక ఆధారంగా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్‌ఈ) ఈ నివేదికను ప్రచురించింది.

ప్రణాళికా సంఘం మాజీ డిప్యూటీ ఛైర్మన్ మాంటెక్ సింగ్ అహ్లువాలియా, నీతి ఆయోగ్ మజీ సీఈఓ షెర్పా అమితాబ్ కాంత్, సీఎస్‌ఈ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ సంయుక్తంగా నివేదికను ప్రచురించారు. 'ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా, 140 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్న దేశంగా చూస్తే ఎస్‌డీసీలో భారత్ పనితీరు అంత బాగా లేదు. ఇది ఈ ప్రపంచానికి కూడా మంచి పరిణామం కాదు. అయితే 2019-2022 మధ్య భారత్ పనితీరు అంతర్జాతీయ ధోరణుల కంటే వెనుకబడి ఉంది. 2023లో మెరుగుదల కన్పించినప్పటికీ 2024 ర్యాంకింగ్ ఆందోళనకంగానే ఉంది' అని ఆ నివేదిక ఎత్తిచూపింది. 2030 నాటికి 16 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఐరాస సభ్య దేశాలన్నీ అంగీకరించాయి. ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచేందుకు ఈ లక్ష్యాలను ఉద్దేశించారు.అయితే అభివృద్ధి లక్ష్యాల సాధనలో భారత్ వెనుకబడి పోయింది. సమ్మిళిత ప్రపంచ స్కోరు 67 శాతం ఉండగా మన దేశం 63.9 శాతం స్కోరు మాత్రమే సాధించింది. మొత్తం 16 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఐరాస నిర్దేశించగా వాటిలో తొమ్మిదింటిలో భారత్ స్కోరు ప్రపంచ సగటు కంటే తక్కువగా ఉంది. జీరో ఆకలి, మంచి ఆరోగ్యం- బాగోగులు, లింగ సమానత్వం, స్వచ్ఛమైన నీరు- పారిశుధ్యం, పరిశ్రమ- ఆవిష్కరణ- మౌలిక సదుపాయాలు, అసమానతల తగ్గింపు, సుస్థిర నగరాలు-సమూహాలు, భూమిపై జీవనం, శాంతి- న్యాయం- బలమైన సంస్థలు%%ఈ అంశాలలో మన దేశం పనితీరు నిరాశ కలిగిస్తోంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఛార్టులో దేశంలో ఉత్తరాఖండ్ (79.2 శాతం స్కోరు) మొదటి స్థానంలో నిలి చింది. తమిళనాడు (77.4), కేరళ (77), పశ్చిమ బెంగాల్ (72.1) తర్వాతి స్థానాలలో ఉన్నాయి. బెంగాల్ 13వ ర్యాంక్, గుజరాత్ 16వ ర్యాంక్, మహారాష్ట్ర 17వ ర్యాంక్, ఉత్తరప్రదేశ్ 21వ ర్యాంక్ సాధించగా 56.9 శాతం స్కోరుతో బీహార్ చివరి స్థానంలో నిలిచింది.

# యూరియా కొరత రాకుండా చూడాలి

**-ఎరువుల కొనుగోలు కేంద్రాలను తెరవాలి : వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు**

హైదరాబాద్ రాష్ట్రంలోని రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని వ్యవసాయ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సంచాలకులు గోపి, అడిషనల్ డైరెక్టర్, ఎరువుల విభాగాన్ని పర్యవేక్షించే అధికారులు ఏజెన్సీ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సరఫరాలో, పంపిణీపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. యాసంగి 2024-25 సీజన్‌లో ఇప్పటి వరకు 10.36 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇప్పటి వరకు రైతులు 9.21 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులను పంట అవసరాలకు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం వరకు 1.08 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. రాష్ట్రానికి కావాల్సిన ఎరువులను ఎప్పటికప్పుడు రైతులకు సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. వివిధ కంపెనీలకు చెందిన సుమారు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని పేర్కొన్నారు. అదికాక త్వరితగతిన మరో 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎరువుల కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతులకు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.మార్కెఫెడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఎరువుల లభ్యతపై సమీక్ష జరుపుతూ రైతులకు కావాల్సిన యూరియాను ఇకముందు కూడా ముందస్తుగా తెప్పించి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ క్రమంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని కోరారు.



రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకొంటూ, పంటకాలం కంటే ముందే మార్క్‌ఫెడ్ దగ్గర ప్రారంభనిల్వలు ఉంచుకొని, రోజు వారీ నివేదికల ఆధారంగా కట్టుదిట్టంగా అన్ని జిల్లాలకు రానున్న పదిరోజులకు సరిపడా యూరియాను ముందుగానే సరఫరా చేశామని తెలిపారు. పంపిణీలో నిరంతరం పర్యవేక్షించినప్పటికీ, కొంతమంది స్వప్రయోజనాల కోసం కొన్ని వేదికలను ఆధారంగా చేసుకొని రైతాంగాన్ని ఆందోళన పరిచే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అలాంటి వారికి చిన్న అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే మొట్టమొదటి ప్రాధాన్యమని తెలిపారు. ఇకముందు ఇలాంటి కట్టు కథల్ని ప్రారంభంలోనే కొట్టేసే విధంగా సమాచారం ప్రతి ఒక్కరి దగ్గర అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సింగరేణి బొగ్గు ధర తగ్గించండి

**పరిశ్రమల యాజమాన్యాలు వినతి**
**-సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం**
**-తమపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే**
**-సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు**
**-సింగరేణి సీఎండీ బలరామ్ కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి**




హైదరాబాద్ బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.

తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు.

## తెలంగాణకు సీఎం రేవంతా.. నేనా..

**కౌంటర్ ఇచ్చిన కిషన్ రెడ్డి**



న్యూఢిల్లీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక నేనా? అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రేవంత్ ను నిలదీశారు.. తెలంగాణలో ప్రాజెక్ట్ లను అడ్డుకుంటున్నారని, కేంద్రం నుంచి ఎటువంటి సాయం అందకుండా చేస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యాలపై ఆయన ధీటుగా స్పందించారు.. ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో నేడు మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి హామీలు ఇచ్చారా? అంటూ కాంగ్రెస్ ను ప్రశ్నించారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకొస్తున్నానని చెప్పారు.తాను ఒక్క ప్రాజెక్టు అడ్డుకున్నట్టు రుజువు చూపించాలని సవాల్ చేశారు.. చేతకాని, దమ్ములేని సీఎం ఇతరులపై నెపం మోపి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు..మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని, కాని దానిని విస్తరిస్తామంటూ పెద్ద పెద్ద మాటలు రేవంత్ చెబుతున్నారని అన్నారు.. ఈ మెట్రో విస్తరణ కోసం మొన్న ప్రతిపాదనలు పంపారని వివరించారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడుకు వైఖరితో వ్యవహరిస్తున్నారని అన్నారు. రేవంత్ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తాను భయపడేది లేదని తేల్చి చెప్పారు కిషన్ రెడ్డి.

## ఆ విషయంలో కేంద్రం బాధ్యత వహించాలి.. లేకపోతే చూస్తు ఊరుకోం



సిద్దిపేట జిల్లా: పట్టభద్రులు అందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఇవాళ(గురువారం) హుస్నాబాద్ టౌన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారని చెప్పారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న తమ నాయకుడిని బీఆర్ఎస్ పార్టీ సంప్రదించలేదని రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదని.. ప్రధాని వస్తే కేసీఆర్ కలవడంలేదని ఏదేదో చెప్పి కాలం గడిపారని చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని చాలా సార్లు కలిసి అడిగామని గుర్తుచేశారు. ఫెడరల్ సిస్టంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృష్ట్యా రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో

**- రేవంత్‌కు కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్**



ఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. ఇవాళ(గురువారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు.రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారని.. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడనని హెచ్చరించారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు అయినా తాను అడ్డుకున్నట్లు రుజువు చూపించాలని రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు. చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రోకు సంబంధించి మొన్న ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడుకు వైఖరితో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని.. ఆ నెపం తన మీదకు నెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరమని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

## బోయిన వేణు ని ఘనంగా సన్మానించిన మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు..



అక్షర విజేత నేలకొండపల్లి

మంచిర్యాల జిల్లా మంచిర్యాల నియోజకవర్గంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వైస్ చైర్మన్ బోయిన వేణు ని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన టి పి సి సి, సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా కో ఆర్డినేటర్ తిరుపతి ..ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా సెక్రటరీ తోకల సురేష్ యాదవ్ పాల్గొన్నారు...

## నూతన ట్రాన్స్ఫార్మర్ ఆవిష్కరణ..



అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఎస్సీ బీసీ కాలనీ నందు.63.కెవి ఎ, నూతన ట్రాన్స్ఫార్మర్ ఏ ఈ రామారావు,వారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఇటీవల రెండు కాలనీ ల కు సంబంధించి, విద్యుత్ ఒకే ట్రాన్స్ఫార్మర్ పై హెచ్చుతగ్గుల లో వోల్టేజి ప్రాబ్లం పడడంతో, వాటిని తక్షణమే,గుర్తించిన ఏ ఈ రామారావు చొరవ చూపి, తమ తోటి విద్యుత్ అధికారులతో చర్చించి పై కాలనీకి ఒక ట్రాన్స్ఫారం క్రింద కాలనీకి ఒక ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ రామారావు మాట్లాడుతూ ఒకే ట్రాన్స్ఫారం పై విద్యుత్తు పెనుబారం పడుతుంది. అందువలన, ఒకే ట్రాన్స్ఫారం బదులు రెండు ట్రాన్స్ఫార్మర్ లు వేయటం వలన విద్యుత్తులో అంతరాయం కలగకుండా నిర్మానించుకోవచ్చు అందువలన, ఏ కాలనీ కి ఆ కాలనీ కి విద్యుత్ సరఫరా అవుతుంది. విద్యుత్తులో అంతరాయలు కలగవు అని నిర్ణయించుకొని మా విద్యుత్ అధికారులతో చర్చించి నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, అసిస్టెంట్ లైన్ మాన్, టి సురేష్ బాబు, అన్ మ్యాన్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న వార్డ్ మెంబర్ గడ్డం లక్ష్మయ్య, కాసాని నాగేశ్వరావు, దుద్దెల సంజయ్, కాలనీ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మునీశ్వరుడి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి.



అక్షర విజేత కూసుమంచి

కూసుమంచి మండలంలోని హీర మాల్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బురెని గుట్ట తండా గట్టు పైన శ్రీ మునీశ్వరుడి ఆలయాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కూసుమంచి మంత్రి క్యాంప కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మునీశ్వరుడి ఆలయాన్ని మహాశివరాత్రి సందర్భంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు,బాలోతు శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాలరావు మాజీ సర్పంచులు చాట్ల పరుశురాం మూడు కోట్లు నాయక్ రవి శివ నాగేశ్వరరావు శ్రీను రామచంద్రనాయక్ గన్యా నాయక్ తండా పెద్దలు మహిళలు యువకులు భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో బీసీజీ టీకాలపై అవగాహన సదస్సు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో బీసీజీ టీకాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పాపారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో క్షయ వాది ప్రబలకుండా బీసీజీ టీకాలు వేయించుకోవాలని ప్రజలకు సూచించాడు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికంగా చర్యలు చేపడుతుంది. ఈ బీసీజీ టీకాలు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, అతిగా మద్యం సేవించేవారు, పొగాకు తాగేవారు , పోషక ఆహారము లోపం ఉన్నవారు, షుగర్ వ్యాధి గ్రస్తులు, ఇంతకుముందే టీబీ వ్యాధి సోకినవాళ్లు బీసీజీ టీకాలు తీసుకోవాలని ప్రజలను కోరారు. బీసీజీ టీకాల కోసం సంబంధిత పి.హెచ్.సి కేంద్రాలలో డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ సుధా మాధవి, పిఎండిటి సూపర్వైజర్ శ్రీనివాస్, డిపిఎం విల్సన్, డివిజన్ డాక్టర్లు, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 2530 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు










**-పోలింగ్ సరళిని పరిశీలించిన**
**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**


అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట ఆనంద విద్య నిలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఏవీఎం పోలింగ్ కేంద్రంలో 991 ఓట్లలకు గాను 935 ఓట్లు పోలయ్యాయి,దానిలో పురుషులు 548, స్త్రీలు 387 ఓట్లు వేసారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2664 మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు 2530 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, డిఎస్పి రవి, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ తీరును పరిశీలించిన





**-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు గాను జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాలలోని సీసీ కెమెరాలు ద్వారా పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల లో జరుగుతున్న పక్రియను పరిశీలించారు. అలాగే ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలుసుకున్నారు. జిల్లాలో 2664 ఓట్లకు గాను 2530 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరాజు, ఈడీఎం గఫార్, సిబ్బంది పాల్గొన్నారు.

# జ్ఞానమే అన్నింటికన్నా నిజమైన ఐశ్వర్యము





**-తల్లిదండ్రుల సేవ చేయలేని వారు ఎన్ని దానధర్మాలు చేసిన వృధానే**
**-రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి**

అక్షర విజేత కొండపాక

జ్ఞాన సమర్జనమే అన్నిటికన్న మించిన ఐశ్వర్యమని రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. కొండపాక రుద్రేశ్వరాలయాన్ని గురువారం ఆయన సందర్శించి రుద్రేశ్వరునికి పూజలు చేశారు. అనంతరం భక్తుల నిర్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఏ రూపంలో ఉన్న భగవంతుడు ఒక్కడేనని అందరూ ఆ పరమాత్మను భక్తి భావంతో ఆరాధించాలన్నారు. తల్లి, తండ్రి, అత్త, మామ, గురువు, ఆపదలో ఆదుకున్న వ్యక్తులను గౌరవించాలని వారికి సేవ చేయడమే అన్ని దానాల కన్నా మిన్న అని అన్నారు. వ్యక్తి శాశ్వతం కాదని వ్యవస్థ శాశ్వతమని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత మనందరిపైన ఉన్నదన్నారు. భగవంతుని చూడడం వేరు భగవంతుని దర్శించుకోవడం వేరన్నారు.దైవ స్వరూపాన్ని మనసులో పూర్తిగా నింపుకుంటే ప్రశాంతత ఉంటుందన్నారు. పరమాత్ముడున్నచోట ప్రశాంతత ఉంటుందన్నారు . కష్టం వచ్చినప్పుడు మాత్రమే దేవుడు గుర్తొస్తాడు సుఖం వచ్చినప్పుడు కూడా ఆ పరమాత్ముని గుర్తు చేసుకున్నవారే ఆయనే నిజమైన భక్తుడన్నారు. డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, రుద్రేశ్వరాలయ ట్రస్ట్ అధ్యక్షుడు అనంతుల శ్యామ్మోహన్, కార్యదర్శి మరుమాముల వెంకటరమణ, శర్మ రేణికింది బాలయ్య తదితరులు మాట్లాడారు.

# వల్లపురం-పెద్దమండవ బీటీ రహదారి నిర్మాణం పూర్తి


# పరిసర ప్రాంత ప్రజలకు ప్రయోజన

**అక్షర విజేత ముదిగొండ :**

ప్రజలకు అందుబాటులోకి ఖమ్మం బోనకల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి పుణ్యక్షేత్రం తిరుమలగిరి వరకు ప్రత్యామ్నాయ బీటీ రోడ్డు నిర్మాణం, వయా మత్కెపల్లి, వల్లపురం, గంధసిరి, పెద్దమండవ, మల్కాపురం, మంగోల్లు. .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, వల్లపురం-పెద్దమండవ బీటీ రహదారి నిర్మాణం పూర్తి చేయడం ఎంతో హర్షణీయం. ఈ రహదారి పూర్తి కావడం వల్ల ప్రజలకు అనేక ప్రయోజనాలు కలుగనున్నాయి.ఈ రోడ్డు నిర్మాణం విజయవంతంగా పూర్తిచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా వివిధ గ్రామాల ప్రజలు మరియు రైతులు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, మరిన్ని మౌలిక వసతుల పనులు చేపట్టాలని ఆశిస్తున్నాం.ఈ రోడ్డు నిర్మాణం యొక్క ప్రయోజనాలు-సమాచార-సాంస్కృతిక కలయిక: ముదిగొండ మండలంలోని పలు గ్రామాల ప్రజలకు కొత్త కలెక్టరేట్ కు వెళ్లడానికి మరియు మమతా మెడికల్ కాలేజ్ కు మరియు తనికెళ్ళ గ్రామంలోని పలు ప్రైవేట్ కాలేజీలకు వెళ్లడానికి సులువుగా ఉంటుందని తెలియజేస్తున్నాం.

**యాత్రికులకు మరియు ప్రయాణికులకు సౌకర్యం:**

చింతకాని మరియు కొనిజర్ల మండలాల గ్రామ ప్రజలు పుణ్యక్షేత్రమైన తిరుమలగిరి వెళ్లడానికి మరియు గంద్రాయి మరియు జగ్గయ్యపేట వెళ్లడానికి ఈ రోడ్డు నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుంది.తొందరగా వైద్యసేవలు: ముదిగొండ మండలంలోని పలు గ్రామాలు చెందిన ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ మరియు మమత హాస్పిటల్‌లకు మరియు ఆరోగ్య హాస్పటల్ కు చేరుకోవడం సులభం అవుతుంది.పర్యాటక ప్రోత్సాహం: ఈ రహదారి అభివృద్ధితో వల్లపురం మల్లికార్జున స్వామి దేవస్థానం పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం మెరుగ్గా ఉంటుంది.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పై దృష్టి సారించి ప్రతి గ్రామానికి లింకు రోడ్లును చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్న గ్రామల ప్రజలు మరియు రైతులు.




# ఘనంగా శ్రీసంగమేశ్వర ఆలయంలో అన్నదాన వితరణ.





**-భక్తులతో కిటకిటలాడిన శ్రీ సంగమేశ్వర ఆలయం.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నాగన్ పల్లి రోడ్ (మొగుళ్లకుంట)లో శ్రీసంగమేశ్వర ఆలయంలో అన్నదాన వితరణ కార్యక్రమం గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ నాయిని రజిని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి సంగమేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మహాశివరాత్రి ని పురస్కరించుకుని భక్తులు ఆలయానికి వచ్చి తమ ఉక్కు పొద్దును విడవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు బోసుపల్లి ప్రతాప్, టీటీడీపి రాష్ట్రకార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ టేకుల రామ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, మాజీ అధ్యక్షులు బూడిద రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, కాంగ్రెస్ నాయకులు సొప్పరి రవి, సూరంపల్లి రూపక్, పార్టీలకతీతంగా నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు





**-పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్**

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల కేంద్రంలో పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి.జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా పోలింగ్ కేంద్రానిసందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు, కాంగ్రెస్ స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.ఎన్నికల కోసం అధికారులు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.మండల పరిధిలోని 1956 మంది పట్టభద్రులు గాను1357,37 మంది ఉపాధ్యాయ ఓటర్లు గాను 33 మంది తమ ఓటు హక్కుకు వేసి వినియోగించుకున్నారు.

# రెండు చేతులు లేకున్నా.. ఓటేశాడు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

రెండు చేతులు లేకున్నా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచాడు ఓ వికలాంగుడు. కాగజ్ నగర్ మండలం చారిగాం గ్రామానికి జాకీర్ పాషాకు రెండు చేతులు లేకున్నా గురువారం పోలింగ్ కేంద్రానికి వెళ్లి కాలు బొటన వేలుతో ఓటు వేసి అందరికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా జాకీర్ మాట్లాడుతూ పట్టభద్రులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఖ





## నందీశ్వర ఆలయంలో ఘనంగా అన్నదాన వితరణ.

## -అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మహాశివరాత్రి శుభ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలం, నందివనపర్తి గ్రామంలో మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నందీశ్వర ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందీశ్వరుడిని కృపా కటాక్షాల వల్ల నంది వనపర్తి గ్రామస్తులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బిల్లకంటి శేఖర్ రెడ్డి, మూడేడ్ల వెంకట్ రెడ్డి, కొంగళ్ళ జోగిరెడ్డి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోలమోని రామకృష్ణ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్రే శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ బాషా, యూత్ కాంగ్రెస్ నాయకుల తెల్లమల్ల ప్రశాంత్, ముచ్చర్ల సాయి కిరణ్ వివిధ మండలాల నాయకులు, ప్రజలు, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## 47 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక



**అక్షర విజేత చింతకాని:**

నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1978వ సంవత్సరంలో పదో తరగతి చదివి వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థిని, విద్యార్థులు 47 సంవత్సరాల తర్వాత గురువారం నాగులవంచ ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు.గతాన్ని నెమరవేసుకుంటూ, వారి సాధక, బాధకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వ దేవాలయాలను సందర్శించారు. కార్యక్రమంలో వంకాయలపాటి రామకృష్ణ( యు ఎస్ ఏ ), అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్య నారాయణ, బల్లి వీరయ్య , కాటిన్ని పుల్లయ్య, కోనా శ్రీనివాసరావు, పూర్ణచందర్ రాజు, నారపోగు ఏసోబు, బాడిస భాస్కర్ బాబు, పందిరి రామయ్య , మురళి, సామినేని ఖాదర్ బాబు, వెచ్చా రాంబాబు, వసంతరావు, గుడిపూడి అప్పారావు, రామచంద్రరావు, బేతియా, ఉమ్మినేని నాగేంద్ర, యల్లంపల్లి రాజేశ్వరి, ఎం అనురాధ, వి సీతాఫని, వాసిరెడ్డి కృష్ణకుమారి, కూచిపూడి ప్రసాద్, రాయపూడి పద్మావతి, బండి యాకోబు తదితరులు పాల్గొన్నారు.



## టీచర్స్ ఎం ఎల్ సి అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**అక్షర విజేత ఖమ్మం రూరల్ :**

ఎదులాపురంమున్సిపాలిటీ,జలగం నగర్ హై స్కూల్ నందు జరుగుతున్న టీచర్స్ ఎం



ఎల్ సి ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల టీచర్స్ అభ్యర్థి గాల్ రెడ్డి.హర్షవర్ధన్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఈ రోజు జరుగుతున్నటు వంటి ఎన్నికల సందర్భంగా మంచి మనిషి, మృదు స్వభావి, టీచర్స్ పట్ల,వారి సమస్యల పట్ల పోరాడిన మంచి వ్యక్తి ని గెలిపించుకోవాలని టీచర్స్ నీ విజ్ఞప్తి చేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ కోరారు.వారితో పాటు టీచర్స్ శంకర్ నా యక్ ,రఫీ, వెంకటేశ్వర్లు,రమణ మున్సిపల్ నాయకులు సంగయ్య,ఖాజా మియా,శేష్ రెడ్డి,అశోక్,జాని తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









**-రిక్కాబజార్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్.**

**అక్షర విజేత ఖమ్మం :**

జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు, సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్ లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్ ట్లు తెలిపారు.జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం, మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం, మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం, సాయంత్రం 4.00 గంటలకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు.సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎన్నికలలో 3805 మంది ఓటు వేయగా, అందులో 2218 మంది పురుష ఓటర్లు, 1587మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత నల్గోండలో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు పోలీసులు కట్టుదిట్టంగా చేశారని, పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు










**-పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు,కట్టుదిట్టమైన భద్రత చర్యలు.**

**-పోలింగ్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్.**

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**

ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగిందని, పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నగరంలోని రిక్కబజార్ స్కూల్ జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉండకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూంలకు సురక్షితంగా తరలించే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో 7 గురు ఏసీపీలు, 16 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు 470 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తుకు విధులు నిర్వహించారు.

# అశ్వారావుపేటలో స్పందన మైక్రో ఫైనాన్స్ ఏజెంట్ల అరాచకం





**-ఇంట్లోకి ప్రవేశించి కుర్చీ తో దాడికి ప్రయత్నం**

**-త్రోపులాటలో విరిగిన కుర్చీలు**

**-పోలీసులకు ఫిర్యాదు.**

**-సహాయం అందించలేని డయల్ 100**

**అక్షర విజేత అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో జంగారెడ్డిగూడెంకు చెందిన స్పందన మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు అరాచకం సృష్టించి కుర్చీలతో దాడికి ప్రయత్నించారని అశ్వారావుపేట పట్టణానికి చెందిన మహమ్మద్ మౌలాన్ బి వాపోయారు. జంగారెడ్డిగూడెం కు చెందిన స్పందన మైక్రో ఫైనాన్స్ వద్ద రెండు దఫాలుగా 80 వేలు లోను తీసుకోవడం జరిగిందని, ప్రతినెలా వాయిదాలను చెల్లిస్తూ ఇప్పటికి 18 వాయిదాలు చెల్లించామని, మార్చి నెల రావడంతో ఇన్కమ్ టాక్స్ చెల్లించడంతో, ఈనెల వాయిదా చెల్లించలేకపోయామని, కొంత గడువు కావాలని కోరడం జరిగిందని, అయినా స్పందన మైక్రో ఫైనాన్స్ కు చెందిన ఏజెంట్లు దిలీప్, అయ్యప్ప లు మా ఇంటి పైకి వచ్చి నోటికి వచ్చినట్లుగా దుర్భాషలాడుతూ మర్యాద లేకుండా మాట్లాడి మమ్ములను అగౌరవపరచడమే కాకుండా మా ఇంటి వద్ద ఉన్న కుర్చీతో నా భర్త మహమ్మద్ హుస్సేన్ పై దాడి చేయడానికి ప్రయత్నించారని, ఈ ప్రయత్నంలో మా కుర్చీలు సామాన్లు పగిలిపోయాయని, ఎంత వారించినా వినకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేశారని కుటుంబ సభ్యులు మీడియా ముందు వాపోయారు. వెంటనే పోలీస్ సహాయం కోసం 100 నెంబర్ కు డయల్ చేశామని, పోలీసులు కూడా సరైన సమయానికి రాకుండా వచ్చేవరకు వీడియో తీసి ఉంచాలని సలహా చెప్పటం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని దుర్భాషలాడి దాడికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు మీడియా ద్వారా పోలీసు అధికారులను కోరారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

**-మర్పడగలో పెద్దపట్నం అగ్నిగుండాలు**

**-కొండపాకలో సహస్రఘటాభిషేకం**

**-మహా అన్నదానం తో సంపూర్ణం**



**అక్షర విజేత కొండపాక**

కొండపాక మండలంలోని మర్పడగ క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం మహా పూర్ణాహుతితో ఉత్సవాలు ముగిశాయి. క్షేత్ర నిర్వాహకులు హరినాథ శర్మ ఆధ్వర్యంలో బుధవారం అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం పెద్దపట్నం, అగ్నిగుండాలు, మహా పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం నందీశ్వరునికి అనంత కటాభిషేకం నిర్వహించారు. కొండపాక రుద్రేశ్వర ఆలయంలో దర్శనం వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు శాస్త్రోక్తంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. గురువారం నందీశ్వరునికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ అనంతల శమ్మోహన్, కనక రాములు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు.

**- పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్.**




**అక్షర విజేత కొండపాక**

పట్టా బద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కొండపాక, కుక్కునూరు పల్లి మండలాలలో ప్రశాంతంగా జరిగాయి. కొండపాక మండలంలో పట్టా బదులు ఎన్నికలలో 1134 మంది ఓటర్లు ఉండగా 810 మంది ఓటర్లు, అలాగే ఉపాధ్యాయ ఓటర్లు 74 మంది ఓటర్లు ఉండగా 72 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా కుక్కునూరు పల్లి మండలంలో పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో 74 మంది ఓటర్లకు గాను 72 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 15 మంది ఓటర్లకు గాను 15 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుకునూరు పల్లి పోలింగ్ స్టేషన్ గజ్వేల్ ఏసిపి, తొగుట సీఐ పరిశీలించారు. కొండపాక మండలంలో ఉదయం నుంచి పట్టా బదులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీరారు. కొండపాక పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ సందర్శించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ దిలీప్ నాయక్, తొగుట సీఐ లతీఫ్, కుక్కునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్, కొండపాక ఆర్ఐ బాలకృష్ణమూర్తి తదితరులు పోలింగ్ కేంద్రం వద్ద ఉన్నారు.
పాల్గొన్నారు

## ఓటు వేసిన సిర్పూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోన్నాయి. కాగా ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నంబర్ 12లో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే పట్టభద్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పోలింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.





# భూకైలాస్ బ్రహ్మా బ్రహ్మోత్సవాలలో మా రాష్ట్ర మంత్రి





**-ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్**

**-కనుల పండుగ బోనాలు**

**-భూకైలాస్ దేవాలయంలో పోటెత్తిన భక్తజనం**

**-నీటి మార్గం గూడ మహాశివుని దర్శనం**

అక్షర విజేత, తాండూరు

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారం భూకైలాస్ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జోరుగా మహాశివుని కి పూజాభిషేకాలు ప్రత్యేక పూజలు అలంకరణ చేశారు. అనంతరం స్వామివారికి పల్లికి సేవ ఊరేగింపు ఆలయం నుంచి ప్రారంభమైన తాండలోని వీధి వీధిగా తిరిగి దేవాలయం చేరుకున్నారు. భూకైలాస్ వ్యవస్థాపకులు వాసు పవర్ నాయక్ పల్లకి సేవలో పాల్గొన్నారు తండాలో గ్రామస్తులు బోనాలతో ఊరేగింపు గా వచ్చి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఇతర రాష్ట్రాల నుండి మహా శివుని దర్శించుకునేందుకు భక్తజనంతో గిరిజన సాంప్రదాయం ప్రకారం నృత్యాలు పాటలతో భూకైలాస్ ఆలయ ప్రాంగణం శివనామస్మరణలతో మారుమూయింది. అదేవిధంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆలయని సందర్శించి మహాశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇంత పెద్ద ఎత్తున మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

**భూకైలాస్ బ్రహ్మోత్సవాలల్లో**

మహారాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సంజయ్ రాథోడ్ కుటుంబ సభ్యులతో కలిసి భూకైలాస్ బ్రహ్మోత్సవాలల్లో పాల్గొన్నారు హైదరాబాద్ బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ తో ఉదయం 11:59 గంటలకు చేరుకున్నారు. ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అధ్యక్షులు శంకర్ నాయక్, ఆలయ వ్యవస్థాపకులు వాసు పవర్ నాయక్, ఘనస్వాతం పలికారు. హెలికాప్టర్ నుండి ఆయనకు గిరిజన సాంప్రదాయం ప్రకారం ఆలయానికి తీసుకెళ్లారు. మంత్రి కుటుంబం హెూమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మహారాష్ట్ర మంత్రి సంజీవ రాథోడ్ తో వాసు పవర్ నివాసంలో కలసి ముచ్చటించారు. ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పనులపై మంత్రికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వివరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ అన్నారు. శంకర్ నాయక్ పిలుపుమేరకు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మహారాష్ట్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ తాను మహారాష్ట్రలో మంత్రిగా ఉండి స్నేహితుడి శంకరయ్య పిలుపుమేరకే భూకైలాస్ బ్రహ్మోత్సవాలకు వచ్చినట్లు తెలిపారు. నీటి మార్గం కూడా 12 జ్యోతిర్లింగాలను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం తన జన్మధన్యమైనదని మహారాష్ట్ర పౌర నగరంలో రూ.7 15 కోట్లతో గిరిజన సాంప్రదాయాలకు అనుగుణంగా సౌత్ సేవలాల్ మహారాజ్ మందిరం నిర్మించడం నిర్మించడం జరుగుతుందన్నారు. తమ గిరిజనులకు రామారావు మహారాజ్ ఒక గురువుగా ఉండేవారని శంకర్ నాయక్ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ స్నేహితుడిగా ఉన్నందున ఇక్కడి కి రావడం జరిగిందన్నారు ఇక్కడి ప్రాంత గిరిజనులను భూకైలాస్ బ్రహ్మోత్సవాలల్లో ఆ మహా శివుని కుటుంబ సభ్యులతో దర్శించుకోవడం ఎంత సంతోషం గా ఉందని పేర్కొన్నారు

# అన్ని దానాల కన్నా అన్న అన్నదానం గొప్పది....

## -ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి... సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి....



అక్షర విజేత:రఘునాథపల్లి

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని.. శివపార్వతుల ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి... తాసిల్దార్ మోసిన్ ముస్తఫా అన్నారు... గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ రేణుక దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ శ్రీ మహాదేవ స్వామికి అర్చనలతోపాటు మహాదేవ స్వామికి అన్నపూజ కార్యక్రమం చేశారు భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రఘునాథపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తాసిల్దార్ మోసిన్ ముస్తఫా సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్ లను ఆలయ కమిటీ శాలువాతో సన్మానం చేశారు... సిఐ మాట్లాడుతూ మహాదేవ స్వామి ఆశీస్సులు ప్రజలందరికి ఉంటాయని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు చింతకిందికృష్ణమూర్తి... బస్సు చిరంజీవులు, లగిశెట్టి లింగయ్య, పోకల పోషనాదం, బాలరాజు మరియు కొన్ని రమ గందే మంజుల, గందే సునీత,కూరెల్లి రాధా,బచ్చు శ్రీలక్ష్మి లగిశెట్టి వరలక్ష్మి,లగిశెట్టి మహేశ్వరి గ్రామ మహిళలు... గ్రామ ప్రజలు ప్రముఖులు

# అక్రమ దత్తత చట్టపరమైన నేరం



అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ధన్వాడ

ధన్వాడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన కుటుంబానికి 13 సం. క్రితం పెళ్లి కాగా వారికి సంతానం కలగలేదు.. వారు గోవా రాష్ట్రానికి వలస వెళ్లగా అక్కడ వారికి 12 సం. ల బాలుడు దొరికాడని,ఆ బాలుడికి కూడా తల్లిదండ్రులు చనిపోయారని తెలుసుకొని ఆ బాలుడిని తమ బిడ్డగా నిర్ణయించుకొని వారం రోజుల క్రితం ఆ జంట తమ స్వగ్రామనికి ఆ బాలుడిని తీసుకొని వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ అధికారులు శ్రావణ్, సంతోష(లాస్య)గ్రామానికి చేరుకొని అక్రమంగా పిల్లలను దత్తత తీసుకోవడం నేరం అని గ్రామస్తులకు నచ్చచెప్పి ఆ బాలుడిని నారాయణపేటకు తరలించారు..

# ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు.







**-పోలింగ్ కేంద్రంను పరిశీలించిన**

**-జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం నిర్వహించగా ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఓటు హక్కు కలిగిన ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించు కోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 628 మంది ఓటర్లు ఉండగా 92.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. గురువారం ఎన్నికలు పురస్క రించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 9 మండల కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 09 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను పరిశీలించారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది.

ఎన్నికలు జరుగుతున్న సరళిని కలెక్టర్ తో పాటు అదరపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ ఏజెన్సీ గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ పక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. ములుగు మండలంలో 193 ఓట్ల గాను 180 మంది, వెంకటాపూర్ లో 40 మంది ఓటర్లకు గాను 35 మంది, గోవిందరావుపేట్ మండలంలో 108 ఓట్లకి గాను 102, తాడ్వాయి మండలంలో 65 ఓట్లు గాను 58 ఓట్లు పోలయ్యాయి. ఎటునాగారం మండలంలో 46 ఓట్ల గాను 44, కన్నాయిగూడెం మండలంలో 19 ఓట్లగాను 18, మంగపేట మండలంలో 95 ఓట్ల గాను 88, వాజేడు మండలంలో 33 ఓట్ల గాను 31 ఓట్లు, వెంకటాపురం మండలంలో 29 ఓట్ల గాను 27 ఓట్లు నమోదయ అని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

# అక్రమ దత్తత చట్టపరమైన నేరం



అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ధన్వాడ

ధన్వాడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన కుటుంబానికి 13 సం. క్రితం పెళ్లి కాగా వారికి సంతానం కలగలేదు.. వారు గోవా రాష్ట్రానికి వలస వెళ్లగా అక్కడ వారికి 12 సం. ల బాలుడు దొరికాడని,ఆ బాలుడికి కూడా తల్లిదండ్రులు చనిపోయారని తెలుసుకొని ఆ బాలుడిని తమ బిడ్డగా నిర్ణయించుకొని వారం రోజుల క్రితం ఆ జంట తమ స్వగ్రామనికి ఆ బాలుడిని తీసుకొని వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ అధికారులు శ్రావణ్, సంతోష(లాస్య)గ్రామానికి చేరుకొని అక్రమంగా పిల్లలను దత్తత తీసుకోవడం నేరం అని గ్రామస్తులకు నచ్చచెప్పి ఆ బాలుడిని నారాయణపేటకు తరలించారు..

# యాచారం నూతన సీఐని కలిసి సన్మానించిన వరికుప్పల సుధాకర్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం నియోజకవర్గము యాచారం మండల నూతన సి.ఐ గా బాధ్యతలు స్వీకరించిన నందీశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా యువతను డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా కాపాడాలని, డ్రగ్స్ ను అరికట్టేందుకు చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని కోరడమైనది. సమాజములో అల్లరిమూకల ఆగడాలను అరికట్టి మహిళలలకు మంచి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసారు. యువతలో సమాజము పట్ల గౌరవాన్ని, దేశభక్తిని పెంపొందించాలని యువత భవిష్యతులో అన్ని రంగాలలో రాణించేవిధంగా వారి మార్పుకు అనుగుణముగా తగిన అవగాహనా సదస్సులు కూడా నిర్వహిస్తే బాగుంటుందని తన భావవ్యక్తీకరణ చేసారు. గ్రామాలలో బెల్టు షాపులు అరికట్టాలని కోరారు యువత, పెద్దలు సైతం మద్యం మత్తులో వాహనాలు నడుపకుండా చర్యలు చేపట్టి డ్రంక్, డ్రైవ్ మరణాలను అరికట్టాలని, రాత్రిపూట దొంగతనాలను కూడా అరికట్టాలని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమములో మల్కీజ్ గూడా గ్రామా కాంగ్రెస్ పార్టీ నాయకులూ దేరంగుల పాండు, నందీశ్వర్, యువజన కాంగ్రెస్ నాయకులు వరికుప్పల అజయ్, వరికుప్పల మహేష్ తదితరలు పాల్గొనడం జరిగింది.

# ఓటు వేసిన సిర్పూర్ ఎమ్మెల్యే





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోన్నాయి. కాగా ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నంబర్ 12లో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే పట్టభద్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పోలింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి....



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా 28వ తేదీ, శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో భానుపురి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా మిరాకిల్ స్ట్రీట్ సైన్సు షో, విజ్ఞాన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రాజెక్టుల ప్రదర్శనలు, సైన్స్ స్కిట్స్, మూకాభినయాలు తదితర విజ్ఞానాత్మక కార్యక్రమాలు ఉంటాయని, అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులు ఉచితంగా పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.అదేవిధంగా గత ఆదివారం ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన లిసైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించబడతాయని కన్వీనర్ తల్లాడ రామచంద్ర తెలిపారు.జనవిజ్ఞాన వేదిక, సూర్యాపేట సైన్స్ ఫోరం మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సైన్ సంబరాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని సైన్సు సంబరాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జాఫర్, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, డి. నాగరాజు, గాజుల ఉపేందర్ , సోమ సురేష్ కుమార్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.





## -రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంజాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జరిగినది. ఈ సమావేశంలో జిల్లా యంత్రాంగంలోని వివిధ శాఖల సీనియర్ అధికారులు, మత పెద్దలు, రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖఅధికారి కె.నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ఈ సమావేశం యొక్క లక్ష్యం. పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా యంత్రాంగం అన్ని ప్రభుత్వ విభాగాలను సమావేశంలో ఆదేశించింది. ముఖ్యంగా విద్యుత్, నీరు, పారిశుధ్యం, భద్రత మరియు ఆరోగ్యం గురించి ఎటువంటి ఫిర్యాదులు అందకూడదని. దీనికోసం, ప్రతి విభాగం చురుగ్గా మరియు అప్రమత్తంగా ఉండాలి జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ మరియు సెహ్రీ సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలి. అదేవిధంగా, మసీదులు, ఈద్గాలు, ఇతర ప్రదేశాల చుట్టూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రోడ్లపై సరైన లైటింగ్ ఏర్పాట్లు చేయాలి. రంజాన్ సందర్భంగా శాంతిభద్రతలను నిశితంగా పరిశీలించాలని సీనియర్ పోలీసు అధికారులను కోరారు. ముఖ్యంగా తరావీహ్, సెహ్రీ మరియు ఇఫ్తార్ సమయాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోకూడదు. ముఖ్యమైన మార్కెట్లు, మసీదుల దగ్గర ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరచాలని ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి, తద్వారా ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు వారి సలహాలు, సూచనలు జిల్లా యంత్రాంగానికి ఇవ్వడం జరిగింది. సమావేశం ముగింపులో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్థానిక పరిపాల విభాగం సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# వెటర్నరీ అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఈఎంఆర్ఐ అధికారి భాగేష్ మిశ్రా





అక్షర విజేత నారాయణపేట/ మక్తల్

మక్తల్ నారాయణపేట మండలం) జీవీకే ఈఎంఆర్ఐ 1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ లు నారాయణపేట జిల్లాకు సంబంధించిన నారాయణపేట మక్తల్ అంబులెన్స్ లను స్టేట్ 1962 ప్రాజెక్టు హెడ్ డాక్టర్ బగిష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మక్తల్ మరియు నారాయణపేట అంబులెన్స్ లోని వివిధ పరికరాలు,వాటి పని తీరు అదే విధంగా మందులు, రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్ వచ్చిన వెంటనే 1962 సిబ్బంది తక్షణమే స్పందించి సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో ప్రతి అంబులెన్స్ 10 ట్రిప్పులు అదే విధంగా 20 పైన జంతువులకి వైద్య సేవ చేస్తున్నట్టు పేర్కొన్నారు, జిల్లా ప్రజలకు తెలియజేయడమేమనగా మీ పశువులకు వైద్య సహాయం కోసం 1962 సమాచారం అందించినచో ,మా మొబైల్ వెటర్నరీ1962 అంబులెన్స్ సిబ్బంది,మీ దగ్గరికి వచ్చి మీ పశువులకు తగిన మందులు ఛత్రచికిత్సలు చేస్తారని, ప్రజలు అందరూ కూడా వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ మేనేజర్ రవి,ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్,డాక్టర్ వైష్ణవి ,మురళీ, పరావేట్ చంద్ర శేఖర్ , హెల్పర్ వెంకట్ నారాయణ,శివ,కెప్టెన్ అశోక్,మహబూబ్ పాల్గొన్నారు

# గౌరవ డాక్టరేట్ పురస్కార గ్రహీత మొక్క ఉపేందర్ కు పూలమాల వేసి, శాలువాలతో సత్కరించిన వికలాంగుల కాలనీవాసులు





అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ వికలాంగ కాలనీలో ఇప్పల బాల నర్సయ్య ఆధ్వర్యంలో సామాజిక సేవలో డాక్టరేట్ అందుకున్న మొక్క ఉపేందర్ ని వికలాంగుల కాలనీవాసులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు వాసులు మాట్లాడుతూ.. వికలాంగుల కాలనీకి తనతోపాటు, కాలనీకి పేరు ప్రఖ్యాతలు ఈ పుష్కరంతో వచ్చాయని, కాలనీకి వన్నెతెచ్చిన ఉపేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. మా మధ్య ఉంటూ ఇలాంటి అవార్డు తనకు రావడం చాలా సంతోషంగా ఉందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మొక్క ఉపేందర్ మాట్లాడుతూ..తను చేస్తున్న సేవలను గుర్తించి గోవుల డాక్టర్ ప్రధానం చేసిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. తనను సన్మానించిన కాలనీ వాసులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, సీనియర్ నాయకులు చేపూరి కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు అంజయ్య, మాణిక్యం, శేఖర్, వెంకటేశ్వర్లు, దివ్య, మండవ పద్మ, కాకర్ల ఐలమ్మ, రమణమ్మ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆలయంలో వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగాయి, ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు తాకిడి కొనసాగింది, సాయంత్రం పల్లె సేవ, రథోత్సవం అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు, పెళ్ళికూతురుగా పార్వతి దేవి వారి తల్లిదండ్రులు దొంత అశోక్ హేమలత దంపతులు, పెళ్లికొడుకుగా శివుడు వారి తల్లిదండ్రులు గా ఆళ్లగడ్డ శ్రీనివాస్ వేదవతి దంపతుల చేతుల మీద అర్చకులు ప్రాణేష్ జోషి ఇరువురితో పెళ్లి చేయించడం జరిగింది, శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను అర్చకులు గురాచారి అద్భుతంగా పట్టు వస్త్రాలతో అలంకరించారు, రాత్రి 12:30 కు లింగోద్భావం శివ లింగానికి చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థం,పళ్ళు వితరణ చేశారు.



# మీడియా ప్రజల పక్షం ఉండాలి బిజెపి నేత ఎంపీ డీకే అరుణమ్మ





## -నారాయణపేటలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయం, ఎల్ ఎస్ టీవీ స్టూడియో ప్రారంభం

అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

నారాయణపేట, ఫిబ్రవరి 27:సమాజంలో మీడియా పాత్ర చాలా విలువైనదని, మీడియా రంగం ప్రజల పక్షం ఉండాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యాలయాన్ని, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు లొట్టి శ్రీను ఏర్పాటు చేసిన ఎల్ ఎస్ టీవీ ఛానెల్ ను ఆమె ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,గుడిగ రఘు,బండి విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీక అరుణ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేయటంలో ఎల్ ఎస్ టీవీ ముందుండాలని, సామాన్యుల సమస్యలు వెలుగు చూసేలా కృషి చేయాలని సూచించారు. పాలకులు చేసే తప్పిదాలను మీడియా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రజల పక్షాన నిలవాలని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో మీడియా రంగం మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ తరం పాత్రికేయులు వార్తల సేకరణ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జర్నలిస్టులు చైతన్యవంతంతో ప్రజల తరపున నిలవాలని అన్నారు. వెనుకబడిన జిల్లాగా ఉండే నారాయణపేట జిల్లాలో జర్నలిస్టులు మరింత చైతన్యంతో ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహ్మద్ రఫీ, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు లొట్టి శ్రీను, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి మాధవ్, కోశాధికారి లింగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఒకరు మృతి

- బావిలో పూడిక తీస్తుండగా ఘటన



అక్షరవిజేత,ముస్తాబాద్ :

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది.బందువులు తెలిపిన వివరాల ప్రకారం ఓల్లపు దేవరాజు రోజూలాగే ఉదయం వ్యవసాయ బావిలో పూడిక తీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖకు గురయ్యాడనీ వెంటనే 108 సంప్రదించగా సిబ్బంది అంబులెన్స్ లో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు.మృతుడికి భార్య లలిత ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోస్టుమార్టంకు సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారన్నారు.

# బాల వికాసోద్యమంలో ఆదిలాబాద్ 'పెబ్బ'



బాల సాహిత్యం అంటే కథలు, గేయాలు, ఇతర ప్రక్రియలలో వస్తున్న రచనలను మాత్రమే లెక్కిస్తున్నామేమో అనిపిస్తుంది. నిజానికి బాలల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే ప్రతిదీ బాల సాహిత్యమే. అది ఆటకావచ్చు, పాట కావచ్చు, కథ కావచ్చు లేదా అది మరొకటో, ఇంకొకటో కావచ్చు. తల్లి తన శిశువు ఎదుగుదలకోసం పౌష్టికాహారం అందించినట్టే ఇల్లు, సమాజం, బడి, గుడి, పరిసరాలు, దోస్తులు వివిధ సమయ సందర్భాల్లో తారసపడిన వ్యక్తులు ఇలా ప్రతి ఒకటి బాలల వికాసానికి దోహదపడుతుంది. ఈ కోవలోనే బడిగుడిలో పాఠాలను, సమాజంలో వ్యక్తిగా బాధ్యతను, రచయితగా, ఉపాధ్యాయ సంఘాల్లో బాధ్యునిగా విద్యావ్యవస్థపై నిక్కచ్చి అభిప్రాయాలతో పనిచేస్తూనే అటు బాల వికాసోద్యమంలో ఆది జిల్లా ఆదిలాబాద్‌లో ముందు నిలిచిన 'పెబ్బ' పోరెడ్డి అశోక్. అంతేకాదు బాలల కోసం చక్కని కథలు రాసిన బాలసాహితీవేత్త.

తుమ్మూరి చెప్పిన 'అందాల జిల్లా%ొ% ఆదిలాబాదు జిల్లా' లోని భీమసరి గ్రామంలో 28 సెప్టెంబర్, 1966 న పుట్టాడు. తల్లిదండ్రులు శ్రీమతి పోరెడ్డి లింగమ్మ %–% శ్రీ గంగారాం. వృత్తిరీత్యా పోరెడ్డి అశోక్ గణితోపాధ్యాయులు, ప్రవృతిరీత్యా రచయిత, విద్యారంగ సమస్యలపైన సాధికారికంగా రాస్తున్న వ్యాసకర్త. విద్యావిషయాలపై వీరి రచనలు 'పిల్లలు %–% చదువులు %–% టీచరు', 'పిల్లలు %–% లెక్కలు %–% టీచరు' అందరికి తెలిసినవేకాక ఎక్కువగా చర్చించబడ్డ పుస్తకాలు. పత్రికా రచయితగా దాదాపు ముప్పైకి పైగా ఎడిటోరియల్ వ్యాసాలు రాశారు. వాటిలో 'పిల్లలు–కథా రచన' వంటి వ్యాసాలు కూడా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో బాలవికాసం దిశగా పనిచేస్తున్న వారిలో పోరెడ్డి అశోక్ ను ప్రథమంగా పేర్కోవచ్చు. గత దశాబ్దం కాలంగా పిల్లలో రచనలు చేయిస్తున్న వీరు పుస్తకాలను కూడా తెచ్చారు. జాతీయ స్థాయిలో సి.సి.ఆర్‌టి. వారి ఉపకార వేతనానికి సాహిత్య రంగంలో ఎంపికైన కుమారి గీజ శ్రీజ కథలను తొలుత పుస్తకంగా తెచ్చి లోకానికి పరిచయం చేసింది వీరే. ఇటీవల జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేస్తున్న ఆరోగ్యకార్యక్రమాల వగాహనకు నేను సైతం అంటూ 'ఆరోగ్య పాఠశాల' పేరుతో పిల్లల కథలను తీసుకొచ్చి సంచలనం సృష్టించారు. తాను పనిచేసిన ప్రతి బడిలో పిల్లల కోసం చక్కని గ్రంథాలయం ఏర్పాటు చేయడం వీరికి తెలిసిన విద్య. దీనికితోడు 'పిల్లల ప్రపంచం' అంటూ పత్రికను కూడా నడిపాడు. ఈయన నేతృత్వంలో ఎందరో బడిపిల్లలు రచయితలు, కవులుగా అచ్చవుతున్నారు. రాష్ట్ర జాతీయస్థాయి బహుమతులను అందుకుంటున్నారు. వారిలో హరిఓం, తలెల్ల కీర్తి, హెడావ్ శ్రావణి, రాంచరణ్, గాజంగుల శ్రీవేద, నేరుళ్ల దీపిక వంటి వారి పేర్లు కనిపిస్తాయి. తెలంగాణ సాహిత్య అకాడమి నిర్వహించి ప్రచురించిన 'మన ఊరు–మన చెట్టు' పుస్తకాలలో అశోక్ విద్యార్థుల పది కథలు అచ్చుకావడం విశేషం.ఉపాధ్యాయునిగా ఆదిలాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, స్ఫూర్తి పురస్కారం, రాష్ట్ర స్థాయిలో పాఠ్యపుస్తక రచయితగా సత్కారం వంటివి వీరందుకున్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహించిన శ్రీమతి కోడూరు శాంతమ్మ బాల సాహిత్య సదస్సులు, కార్యశాలల్లో తాను పాల్గొనడమే కాక ఆదిలాబాద్ నుండి తన బడిపిల్లలను తీసుకువచ్చి కార్యరకమాల్లో భాగస్వామ్యం చేశారు. తాను గణిత ఉపాధ్యాయులు అయినప్పటికీ గణితంతో పాటు ఇతర విషయాల్లో దృష్టిని సారించారు. భాషపై పట్టు ఉన్నప్పుడే పిల్లలు ఏవిషయాన్నైనా రాయగలరని నమ్మిన ఈయన పిల్లలకు తొలుత తెలుగు వ్రాయడం, చదవడం వంటివి నేర్పిస్తూనే వారికి సాహిత్యం పట్ల ఆసక్తి కలిగేలా చేశారు. పిల్లలతో రాయించడమేకాక వారికోసం నలభైకి పైగా కథలు రాశారు. వీరి కథలు అన్ని దిన, వార పత్రికలతో పాటు ఉపాధ్యాయ సంఘం వారి పత్రికల్లో అచ్చయ్యాయి. మూస పద్ధతిలో అడవి జంతువుల కథల్లాగా కాక బడి, విద్యార్థులు వంటి అనేక పాత్రలతో కథలు చెప్పారు. పిల్లలు అల్లరిని మాని ఆత్మీయంగా మారారో తెలిపే కథ 'మార్పు'. ఇందులో రచయిత పిల్లలకు నీతులు చెప్పి కథను నడిపించలేదు, నీతులు బోధించి ముగించలేదు. పరిశీలన వల్ల కలిగే జ్ఞానంతోపాటు పిల్లలో కలిగే పరిణత దశను చెప్పి, తద్వారా నీతిబోధ లేకుండా పిల్లల్లో మార్పు చూపిస్తారు. ఇటువంటిదే మరో మంచి కథ 'కాకులు నేర్పిన పాఠం'. మనకు తెలిసిన కాకుల ఐకమత్యం కథే అయినప్పటికీ అశోక్ చెప్పిన విధానం బాగుంది. గమ్మత్తుగా జంతువులను గురించి రాసాడీ అడవిమల్లె. అందుకు ఆయన రాసిన 'తెలివైన బుజ్జి కుందేలు%ొ%' కథ చక్కని ఉదాహరణ. ఇది కొంచెం పెద్ద కథ. దీనిని గురించి చెప్పడం కంటే చదివితే బాగుంటుంది. 'పిట్టపిల్లల తెలివి' అడవి బిడ్డల ఆత్మరక్షనను గురించి చక్కగా చెబుతుంది. గద్ద నుండి తమను తాము రక్షించుకోవడానికి పాము పేరు ఉపయోగించుకుని ఆపదనుండి ఎలా గట్టెక్కాయో ఇందులో చెబుతాడు రచయిత. 'అడవిలో ఎన్నికల సందడి' పిల్లలకు ఆనందంతో పాటు ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల విధానాన్ని, అందులోని అనేక అంశాలను చక్కగా పరిచయం చేస్తుంది. మన పిల్లలకు పెద్ద పెద్ద విషయలను ఇంత సులువుగా చెప్పొచ్చా అనిపిస్తుందీ కథ చదివితే. తాను నిబద్ధతతో ఉపాధ్యాయునిగా పనిచేస్తూనే, ఇలాంటి అనేక కథలను రాసిన పోరెడ్డి అశోక్‌కు అభినందనలు. ఆదిలాబాద్‌లో బాల సాహిత్య వికాసోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన బంగరు కడ్డికి జేజేలు.

# అమ్మకానికి "అమెరికన్ పౌరసత్వం" : ట్రంప్ హయాంలో అమెరికా గౌరవం అంగట్లో సరుకు.

## నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్

అమెరికా ప్రజలను, ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తే ఒక వ్యాపార ప్రకటన విడుదల చేశారు. ధనవంతులైన విదేశీయులకు 5 మిలియన్ డాలర్లకు "అమెరికన్ పౌరసత్వం" అమ్మేందుకు" ఒక కొత్త పథకాన్ని ప్రకటించారు. ఈ "గోల్డ్ కార్డ్ ఆఫర్" అనే పథకం, గ్రీన్ కార్డ్ నివాస స్థితి, అమెరికన్ పౌరసత్వానికి ఏకంగా కొనుగోలు చేసే మార్గాన్ని అందిస్తుందని అందులో ప్రకటించారు. ట్రంప్ ఈ ప్రణాళిక ద్వారా 'జాతీయ రుణాన్ని' త్వరగా తీర్చడంలో సహాయపడుతుందని వాదిస్తున్నప్పటికీ, విమర్శకులు దీనిని అమెరికన్ పౌరసత్వాన్ని 'వాణిజ్య సరుకు గా' మార్చటాన్ని, అమెరికా దేశం పరువును ,విలువలను అంతర్జాతీయ అంగట్లో దెబ్బతీసే ప్రమాదకరమైన నిర్ణయంగా విమర్శలు చేస్తున్నారు. అమెరికన్ మీడియా ఈ ప్రకటనపై తీవ్ర విమర్శలకు దిగింది. అమెరికెన్ ప్రజలు, మేధావులు ట్రంప్ చర్యలను ఆక్షేపిస్తున్నారు. ట్రంప్ యొక్క మనస్తత్వం, ప్రవర్తనను గురించిన సందేహాలు, ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

## అమెరికన్ పౌరసత్వం అమ్మకం అనే ప్రకటన అవమానకరం:

ఈ 'కొత్త అవమానం' పౌరసత్వాన్ని అమ్మడం అనే ఆలోచన పూర్తిగా కొత్తది కాదని ట్రంప్ సమర్థకులు వాదన. ఎందుకంటే మాల్టా, సెయింట్ కిట్స్, నెవిస్ వంటి దేశాలు ఇటువంటి పథకాలను ఇప్పటికే కలిగి ఉన్నాయి. అయితే, అమెరికా ఎల్లప్పుడూ కష్టపడి పనిచేసే వలసదారుల దేశంగా తనకు తాను గర్వపడుతుంది. ఇక్కడ పౌరసత్వం చట్టబద్ధమైన ప్రక్రియల ద్వారా సాధించబడుతుంది. అంతే కానీ అమ్ముడు పోయే లగ్జరీ వస్తువులా కొనుగోలు చేయబడదు. ట్రంప్ యొక్క "గోల్డ్ కార్డ్" పథకం, ఇప్పటికే ఉన్న ఈబీ–5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ ప్రోగ్రామ్‌ను భర్తీ చేయడానికి ప్రతిపాదించబడింది, దీనిని విమర్శకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ పథకం అమెరికన్ పౌరసత్వాన్ని ఒక వాణిజ్య వస్తువుగా తగ్గించిందని మరియు సమాజానికి ఆర్థికంగా కాకుండా ఇతర మార్గాల్లో కృషి చేసే వలసదారులను బహిష్కరిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.ఈబీ–5 ప్రోగ్రామ్, దాని స్వంత వివాదాలతో సహా, కనీసం ఉద్యోగాలు సృష్టించడం, అమెరికా ఆర్థిక వ్యవస్థకు దోహదం చేయడం అనే షరతును కలిగి ఉంది. కానీ ట్రంప్ యొక్క గోల్డ్ కార్డ్ పథకం డబ్బుకు మాత్రమే ప్రాధాన్యతనిస్తుంది, దేశానికి ఏదైనా వాస్తవిక దోహదం చేయడం కంటే ధనవంతుల ప్రయోజనాల ముందు దాసోహం కావటం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ట్రంప్ సామాజిక న్యాయ సూత్రాల కంటే మానవ సమానత్వ విలువల కంటే డబ్బున్న వాళ్ళకే ప్రాధాన్యతనిస్తున్నాడనే ఆరోపణలకు దారితీసింది.

## అమెరికా మీడియా విమర్శ:

ట్రంప్ ప్రకటన అమెరికన్ విలువలకు ద్రోహం అంది. ఈ ప్రకటనను అమెరికన్ మీడియా తీవ్రంగా ఖండించింది. ది న్యూయార్క్ టైమ్స్, ది వాషింగ్టన్ పోస్ట్, అలాగే సీఎన్ఎన్ వంటి ప్రముఖ మీడియా సంస్థలు ఈ పథకాన్ని "అమెరికన్ విలువలకు విరుద్ధం" "దేశం యొక్క స్థాపన సూత్రాలకు ద్రోహం" అని పేర్కొన్నాయి. పౌరసత్వం అనేది అమ్మడానికి ఉన్న ఉత్పత్తి సరుకు కాదు. అమెరికా చట్టాన్ని పాటించడం, అమెరికన్ సమాజంలో కలిసిపోవడం ద్వారా సాధించే ఒక ప్రత్యేక 'హక్కు', ఒక 'విలువ' అని తమ ఎడిటోరియల్ బోర్డులు స్పష్టం చేశాయి. లాస్ ఏంజెల్స్ టైమ్స్ ఈ ప్రణాళికను "అమెరికన్ అనే పదం యొక్క అర్థాన్ని డబ్బుకు అమ్మేందుకు ఒక నిరాశ , దురాశతో కూడిన ప్రయత్నం" అని వర్ణించింది.సోషల్ మీడియాలో కూడా ఈ ప్రకటనపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్నాయి. హ్యాష్‌ట్యాగ్‌లు చ సిటిజన్ షిప్ ఫర్ సేల్చ, చ సిటిజన్ షిప్ నాట్ నాట్ ఫర్ సేల్ చ అంటూ ట్విట్టర్‌లో ట్రెండ్ అయ్యాయి. అనేకమంది వినియోగదారులు, ధనవంతులు దేశంలోకి ప్రవేశించడానికి డబ్బు చెల్లించగలరనే ఆలోచనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే శరణార్థులు, ఆశ్రయ అభ్యర్థులు మరియు తక్కువ ఆదాయం ఉన్న వలసదారులు సంక్లిష్టమైన, కఠినమైన ఇమిగ్రేషన్ వ్యవస్థను ఎదుర్కోవలసి ఉంటుంది.



రచన డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496 .

## ట్రంప్ యొక్క మానసిక స్థితి – ప్రవర్తనపై ప్రశ్నలు, అనుమానాలు:

ఈ ప్రకటన ట్రంప్ యొక్క మానసిక స్థితిపై, నిర్ణయం తీసుకునే సామర్థ్యంపై చర్చలను మళ్లీ ప్రారంభించింది. ట్రంప్ దేశం యొక్క మంచి కంటే వ్యక్తిగత స్వార్థం, ఆర్థిక లాభాలకు ప్రాధాన్యతనిస్తున్నాడని విమర్శకులు దీర్ఘకాలంగా ఆరోపిస్తున్నారు. ఈ గోల్డ్ కార్డ్ పథకం ఈ ఆరోపణలకు మరింత ఇంధనాన్ని అందించింది. మానసిక వైద్యులు, రాజకీయ విశ్లేషకులు ట్రంప్ యొక్క డబ్బు అధికార వ్యామోహం పట్ల ఉన్న ఆసక్తి అతని నిర్ణయాలను మబ్బుతో కప్పివేసిందేమో అని అభిప్రాయపడ్డారు.డాక్టర్ బ్యాండీ లీ, "ది డేంజరస్ కేస్ ఆఫ్ డోనాల్డ్ ట్రంప్" పుస్తక రచయిత, ట్రంప్ యొక్క మానసిక స్థితి గురించి ముందే ఆందోళనలు వ్యక్తం చేశారు. గోల్డ్ కార్డ్ పథకం సందర్భంగా, "ఇది స్థిరమైన నాయకుడి ప్రవర్తన కాదు. ఇది లోతైన దురాశ– వ్యక్తిగత లేదా రాజకీయ లాభాల కోసం దేశం యొక్క మూలాధారాలను దోచుకునే సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది" అని ఆమె వ్యాఖ్యానించారు. ఇతరులు ట్రంప్ యొక్క వివాదాస్పద వ్యాపార వ్యవహారాల చరిత్ర "లాభం – నష్టం" దృష్టికోణం నుండి పాలనను చూసే అతని ధోరణిని పబ్లిక్ ఆఫీస్ కోసం తగినది కాదని విమర్శించారు.

ట్రంప్ యొక్క ప్రతిపాదన అమెరికా ఇమిగ్రేషన్ విధానం యొక్క భవిష్యత్తు గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. పౌరసత్వాన్ని కొనుగోలు చేయగలిగితే, కష్టపడి పనిచేసి మెరుగైన జీవితం కోసం అమెరికాకు వచ్చే మిలియన్ల మంది వలసదారులకు అర్థం ఏమిటి? ఈ పథకం ఇమిగ్రేషన్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని, ఇప్పటికే విభజించబడిన దేశాన్ని మరింత విభజిస్తుందని విమర్శకులు హెచ్చరిస్తున్నారు.ఇంకా, ఈ పథకంలో రష్యన్ పెట్టుబడిదారులను చేర్చడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ట్రంప్ రష్యాతో అనుకూలమైన వ్యవహారాల చరిత్రను పరిగణనలోకి తీసుకున్నప్పుడు. గోల్డ్ కార్డ్ పథకానికి రష్యన్లు అర్హులేనా అని అడిగినప్పుడు, ట్రంప్ "కొందరు రష్యన్ ధనవంతులు చాలా మంచివారు" అని ప్రతిస్పందించారు. ఈ వ్యాఖ్య ఈ పథకం జాతీయ రుణానికి సంబంధించినది కాకుండా ధనవంతుల మిత్రులకు వారి ప్రయోజనాలకు అనుకూలంగా ఉందనే అనుమానాలను మరింత పెంచింది.

## అమ్మకానికి దేశ పౌరసత్వం

ట్రంప్ యొక్క గోల్డ్ కార్డ్ పథకం కంటే విలువైనది .డబ్బుకు ప్రాధాన్యతనిచ్చే ట్రంప్ ను ప్రమాదకారి గా గుర్తిస్తుంది. అమెరికన్ పౌరసత్వాన్ని అమ్మడం ద్వారా, అతను దేశం యొక్క ఇమిగ్రేషన్ వ్యవస్థ యొక్క సమగ్రతను దెబ్బతీయటమేకాకుండా, కష్టపడి పనిచేసే మిలియన్ల మంది వలసదారులను కూడా ద్రోహం చేసినట్లే. అమెరికన్ మీడియా, ప్రజలు ఈ ప్రతిపాదనను దురాశతో కూడిన అదృష్టవంతుల ప్రయోజనాల కోసం దేశం యొక్క మూలాధారాలను దోచుకునే ప్రయత్నంగా వారు ఈ ప్రకటనను ఖండించారు.దీనిపై చర్చ కొనసాగుతున్నప్పటికీ, ఒక విషయం స్పష్టంగా ఉంది: అమెరికన్ పౌరసత్వం అమ్మకానికి లేదు. ఇది కష్టపడి పనిచేయడం, పట్టుదల, దేశాన్ని నిర్మించే విలువలకు, అంకితభావం ద్వారా సాధించే ఒక ప్రత్యేక హక్కు. ట్రంప్ యొక్క గోల్డ్ కార్డ్ పథకం ఆగ్రహాన్ని రేకెత్తించినప్పటికీ, అమెరికా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఆశ కాంతినిచ్చే దేశం అనే సూత్రాలను రక్షించుకోవడం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తుచేసింది.